నమూనా పరీక్షలు విజయవంతం చేయాలి

కడప అర్బన్ : డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18న నిర్వహించే నమూనా కానిస్టేబుల్ పరీక్షకు సన్నద్ధం అయ్యే అభ్యర్థులందరూ పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కోచింగ్ సెంటర్లలో కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమూనా కానిస్టేబుల్ పరీక్ష జిల్లా వ్యాప్తంగా ఉంటాయన్నారు. ముఖ్యంగా పోటీ పరీక్షలు కె. ఎస్ . ఆర్ఎంకాలేజీ సౌర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష సెంటర్లు కడప నగరంలో ఎస్వి డిగ్రీ కాలేజీ, ప్రొద్దుటూరులో స్పూన్ కోచింగ్ సెంటర్, బద్వేలు నాగ భూషణం డిగ్రీ కాలేజీ, మైదుకూరు మేధా డిఫె.న్స్ అకాడమీ, జమ్మలమడుగులో ఎస్పి డిగ్రీ కాలేజీ, పోరుమామిళ్లలో వర్ష కోచింగ్ సెంటర్లలో నిర్వహి స్తామన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు వంద రూపాయలు అన్నారు. వివరాలకు 991258515,63023 07292 నంబర్లు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు షాకీర్ పాల్గొన్నారు.

తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలి

పీలేరు సబ్ జైలులో టిడిపి కార్యకర్తలకు చంద్రబాబు పరామర్శ

ప్రజాశక్తి - పీలేరు

పీలేరు సబ్ జైలు వద్ద కార్యకర్తలకు అభివాదం చేస్తున్న చంద్రబాబునాయుడు

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పీలేరు సబ్ జైలులో ఉన్న సబ్‌జైలులో ఉన్న పుంగనూరు నియోజకవర్గం రొంపిచెర్ల మండలానికి చెందిన టిడిపి కార్యకర్తలను పరామర్శించ డానికి సోమవారం చంద్రబాబు నాయుడు సబ్ జైలు వద్దకు చేరుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లి నుంచి బయలుదేరిన ఆయనకు దారి పొడవునా పార్టీ నాయకులు, కార్య కర్తలు నీరాజనాలు పలికారు. పట్టణంలోని నాలు గురోడ్ల కూడలి నుంచి సబ్ జైలు వరకు కూడా జనం తండోప తండాలుగా తరలివచ్చి బాబుకు బ్రహ్మరథం పట్టారు. వైసిపి తప్పుడు కేసుల కారణంగా సబ్ జైలులో శిక్ష అనుభ విస్తున్న టిడిపి కార్యకర్తలను పరామర్శించారు. అనంతరం జైలు బయట ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తన పర్యటన జరిగే ప్రతి చోటా పోలీసులు 30 యాక్టును ప్రయోగిస్తున్నారని, తాను మాట్లా డటానికి మైకు కూడా లేకుండా సీజ్ చేశారని ఆరోపించారు. వైసిపి గూండాలు ఈ నెల 6న టిడిపి ఫ్లెక్సీలు చింపేస్తే పోలీసులు ఏంచేస్తున్నట్టని ప్రశ్నించారు. తిరిగి వారు 7వ తేదీ కూడా అరా చకాలు సృష్టిస్తూ టిడిపి కార్యకర్తలను రెచ్చ గొడుతూ మాట్లాడారని చెప్పారు. ఇరు పార్టీలను సమాన దృష్టితో చూడాల్సిన పోలీసులు కూడా ఏక పక్షంగా వ్యవహరిస్తూ 13 మంది పార్టీ కార్య కర్తలపై కేసులు పెట్టారన్నారు. వారిలో 8 మందిని అరెస్టు చేసి కేసులో టిడిపికి చెందిన నాయకులను ఇరికించడానికి పేర్లు చెప్పాలంటూ పట్టుబట్టి వారిని పోలీసులు నానా హింసలు పెట్టారని కూడా చెప్పారు. ఈ సందర్భంగా టిడిపి కార్యకర్తలు గాయ ద్వారాన్నారు. జనవరి నుంచి ఇప్పటి వరకు టిడిపి నాయకులు, కార్యకర్తలపై 10 తప్పుడు కేసులు పెట్టి వందల మంది పార్టీ నాయకులు, కార్య కర్తలను జైల్లో పెట్టించారన్నారు. ఈ నెల 2న వాల్మీకి మండల పార్టీ అధ్యక్షులు రమేష్ కుమార్‌రెడ్డి తన ఇంటి ముందు వైసిపి తోరణాలు తొలగించాలన్నందుకు 49 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పెట్టించారన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి, విజయమ్మ, షర్మిల, జగన్మోహన్‌రెడ్డి పాద యాత్రలు చేశారన్నారు. వీరిలా తాము ఆలోచించి ఉంటే జగన్మోహన్‌రెడ్డి తిరిగి ఉండేవారు కాద న్నారు. పోలీసు తీరుపై కూడా తీవ్రంగా మండి పడ్డారు. కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్, టిడిపి జిల్లా అధ్యక్షులు పులివర్తినాని, ఎమ్మెల్సీ దొర బాబు, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మాజీ శాసనమండలి చైర్మన్ ఎం.ఎ.షరీఫ్, రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి శ్రీనివాసులురెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి, నాయకులు రాంప్రసాదరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సిరులు కురిపిస్తున్న కెపి ఉల్లి



కెపి (కృష్ణాపురం) ఉల్లి ధరలు మరింత ఘాటుగా ఉండటంతో సాగు చేసిన రైతులకు ఈ ఏడాది సిరులు కురిపిస్తున్నాయి. రెండేళ్ల కంటే అధిక ధరలు పలుకుతున్నాయి. ఈ ఏడాది కెపి ఉల్లికి మార్కెట్ లో మంచి డిమాండ్ ఏర్పడింది. గతంలో పండించిన పంటను అమ్మకం చేసేందుకు నానా అవస్థలు పడాల్సి వచ్చేది. ఈ ఏడాది పంట పోలాలోకి వ్యాపారులు వరుస కడుతున్నారు. నూర్పిడి చేసిన వెంటనే కొనుగోలు చేసి తరలిస్తున్నారు.

పొలాల వద్దకు దళారుల పరుగులు - క్వింటా రూ.9500 నుంచి రూ.10 వేలు

ప్రజాశక్తి–చాపాడు

కెపి ఉల్లి సాగు చేసిన రైతులకు ఈ ఏడాది రూ.పది సంపాదించుకునే అవకాశం ఏర్పడింది. కొన్నేళ్లుగా పండించిన పంటను అమ్ముకునేందుకు మాత్రం నానా కష్టాలు పడాల్సి వచ్చేది. సాగుకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు సాగు ఖర్చులు అయ్యాయని రైతులు పేర్కొంటున్నారు.విత్తనాలు కిలో రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు వెచ్చించి కొనుగోలు చేసి ఎకరాకు 23 కిలోల వంతున వినియోగించారు. ప్రస్తుతం నూర్పిడి చేసేందుకు రూ.10 వేలు ఖర్చు అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. గత నెలలో వర్షాలు పడటంతో ఉల్లిగడ్డలు కుళ్లి ఇబ్బందికరంగా మారి దిగుబడి మాత్రం తగ్గిందని రైతులు పేర్కొంటున్నారు. క్వింటా రూ.9500 నుంచి రూ.10 వేలు పలుకుతుండటంతో దళారులు కొనుగోలుకు ముందుకు వస్తున్నారు. రాయలసీమకు విదేశీ మారక ద్రవ్యం తీసుకువచ్చే అతి పెద్ద పంట కెపి ఉల్లి. అలాంటి విదేశీ ఎగుమతులను కేంద్ర ప్రభుత్వం గతంలో నిషేధించడంతో అమ్మకానికి రైతులు నానా అవస్థలు పడేవారు. ఈ ఏడాది రైతులకు సమస్య తొలగిపోయినది. స్థానికంగా అమ్మకం చేయాలంటే ధళారులు నిర్ణయించినదే ధర. మైదుకూరు కేంద్రంగా జిల్లాలోని దువ్వూరు, బి.మఠం మండలాలతో పాటు కర్నూలు జిల్లాలో సాగయ్యే ఉల్లికి పలు రోగాలను నయం చేసే గుణం కలిగి ఆరోగ్యప్రదాయినిగా పేరుగాంచినది. రాయలసీమలోని కడప, కర్నూలు జిల్లాలో సాగైన ఉల్లిపాయలకు ఈశాన్య ఆసియా దేశాలైన సింగపూర్, మలేషియా, దుబాయ్, హాంకాంగ్, శ్రీలంక దేశాలలో మంచి డిమాండ్ ఉంది. గత ఏడాది కేంద్ర ప్రభుత్వం ఎగుమతులపై గతంలో నిషేధం విధించింది. ప్రస్తుతం నిషేధం ఎత్తివేయడంతో ధరలు బాగా ఉన్నాయి. మనదేశంలో వినియోగించే ఉల్లిపాయలకు, ఎగుమతుల అవసరాలకు పండించే ఉల్లిపాయలకు వ్యత్యాసం ఉంది. అందుకే ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలించి కెపి ఉల్లి ఎగుమతులపై నిషేధం తొలగించినది. జిల్లాలో మైదుకూరు, దువ్వూరు ఇతర ప్రాంతాలలో ఈ ఏడాది 4వేల ఎకరాలలో ఉల్లి పంట సాగైంది. దాదాపుగా 15 వేల టన్నుల వరకు దిగుబడి వస్తుంది. రైతులు ఉల్లి పంటను ఖరీఫ్, రబీ రెండు సీజన్లలో సాగు చేయడం ఆనవాయితీ. ప్రారంభంలో క్వింటా కెపి ఉల్లి ధర రూ.8 వేలతో ప్రారంభమై ప్రస్తుతం రూ.10 వేల వరకు పెరిగాయి. సాగుకు రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు ఖర్చు అవుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. గతంలో రైతులు సంఘంగా ఏర్పడి మార్క్ఫెడ్ ద్వారా కెపి ఉల్లి కొనుగోలు చేయాలని నిరసనలు కూడా చేపట్టారు. గత ఏడాది మార్కెట్ యార్డ్ ద్వారా కొనుగోలు చేసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ఎగుమతులు చేపట్టేలా సహకరించారు. మార్కెట్ యార్డు నుంచి గత రెండు సంవత్సరాల క్రితం 8055 క్వింటాళ్ళ కేపీ ఉల్లి కొనుగోలు చేశారు. మిగిలిన పంటను రైతులు దళారులకు అమ్ముకున్నారు.ఈ ఏడాది ధరలు ఉండటం తో వ్యాపారులు అధికంగా వచ్చి కొనుగోలు చేపడుతున్నారు.

ఉల్లి పంటను నూర్పిడి చేస్తున్న కూలీలు

శాశ్వత కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

ఎకరా పొలంలో కెపి ఉల్లి పంట సాగు చేపట్టాను. దిగుబడి 20 క్వింటాళ్ళకు పైగా వచ్చింది. ధర రూ.9600 పలుకుతోంది. వర్షానికి పంట దెబ్బతింది. ఉల్లిగడ్డలు వర్షానికి తడిసి దెబ్బతిన్నాయి. దిగుబడి మరింత పెరిగే అవకాశం ఉండేది. కెపి ఉల్లికి శాశ్వత కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ఉపయోగం.

- సుబ్బరామిరెడ్డి, మనేరాంపల్లె, దువ్వూరు.

కెపి ఉల్లి ధరలు పర్వాలేదు

కెపి ఉల్లి పంటను నూర్పిడి చేపడుతున్నాం. అధిక వర్షాలకు పంట దిగుబడి తగ్గింది. ధరలు మాత్రం ఆశాజనకంగా ఉన్నాయి. దళారులు పంట పోలాలలనే ఉల్లిని కొనుగోలు చేస్తున్నారు. ఎకరాకు ఖర్చులు పోను రూ.2 లక్షల వరకు ఆదాయం వస్తున్నది. కెపి ఉల్లి పంటను ఎన్నో ఏళ్లుగా సాగు చేపడుతూ ఇబ్బంద్నులు ఎదుర్కొంటున్నాం. గత ఏడాది పంట అమ్మకం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఏడాది ఆ పరిస్థితి లేదు.

- వెంకటరెడ్డి, రైతు, చిన్నసింగనపల్లె.

జీవితాల్లో కాంతులు నింపే కవిత్వం కావాలి

బిసి సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ బ్రహ్మయ్య

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రజల సంక్షే మం, శ్రేయస్సు కోసం సామా జిక రుగ్మతలు రూప ుమాపేలా ఉన్నతస్థాయి భా వన గల రచనలు రావా ల్సిన అవసరం ఉందని జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య అన్నారు. సంక్రాంతి పండు గను పుర స్కరించుకొని సోమ వారం స్థానిక గ్రాండ్ ఇన్ హోటల్‌లో రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్ధన రాజు ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య, పోతుల చిన్న ఓబుల్ రెడ్డి, కంచమ్మ, సరస్వతమ్మ మెమోరియల్ ట్రస్ట్‌తో కలసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టరు బ్రహ్మయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సంక్రాంతి పండుగ సంప్ర దాయాలు, విశిష్టతలు, పండుగల వెనుక పర మార్థం సామాజిక కోణం గురించి వివరించారు. ఏ సాహిత్య ప్రక్రియ అయినా సగటు మానవుని సంతోషానికి మూలం కావాలని కోరారు. రచయి తలు సామాజిక శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రచనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సభా ధ్యక్షులు పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ మానస చిన్నప రెడ్డి మాట్లాడుతూ నానాటికీ అడుగంటిపో తున్న భారతీయ సంప్రదాయాల పరిరక్షణకు రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటి శక్తివంచనలేకుండా కృషిచేస్తోందన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్ష కార్యదర్శులు డా. ఆర్. రంగనాథ రెడ్డి, వి. గౌరి శంకర్, సంస్థ ప్యాట్రన్ పద్మప్రియ చంద్రా రెడ్డి మాట్లాడుతూ సం క్రాంతి సంప్రదాయాల్లో భాగంగా టూరిజం సంస్థ కవి సమ్మేళనాన్ని నిర్వహించడం అభినంద నీయ మన్నారు. సీనియర్ కథకులు పాలగిరి విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ ఏ పండుగైనా మానవుడి జీవన గతిని ఉన్నతీకరించడమే లక్ష్యంగా ఉన్నా యన్నారు. **అభ్యుదయమే ఆకాంక్షగా..** అనంతరం నిర్వహించిన సంక్రాంతి కవి సమ్మేళనం డా. జి.వి. సాయిప్రసాద్ కవితతో ప్రారంభమైంది. సంక్రాంతి లక్ష్మి అందరి జీవితాల్లో వెలుగులు పూయించాలని ఆయన తన కవితలో ఆకాంక్షించారు. యువ రచయిత షేక్ షబ్బీర్ హుసేన్ సమాజంలో అసమానతలను రూపు మాపేలా పండుగను మార్చుకుందామన్నారు. డాక్టర్ అనుగూరు చంద్రశేఖరరెడ్డి, తవ్వా వెంకటయ్య పండుగలన్నీ ప్రజల మేలుకోసమేనని కవితలో పేర్కొన్నారు. ఇంకా సాక్షాత్కారం కె.వి. రమణారెడ్డి, లయన్ కల్లూరు బాల యల్లారెడ్డి, డా. వెల్లాల వేంకటేశ్వరాచారి కవితలు వినిపించారు. టూరిజం ఫోటోగ్రాఫర్ గంగుల ఎల్లేశ్వరరావు, గొబ్బూరి కోటేశ్వర రావు, సంస్థ కోశాధికారి బాల గొండ గంగాధర్, లయన్ బి. కొండా రెడ్డిల పర్యవేక్షణలో నిర్వాహకులు కవితాగానం చేసిన వారిని సంప్రదాయంగా సత్కరించారు. కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు కొండూరు కృష్ణం రాజు, చిల్లూరి రెడ్డెయ్య రాజు, మురళి రాజు, పిడుగు అంకి రెడ్డి, టూరిజం ట్రావెల్స్ అధినేత సయ్యద్, నెమలిదిన్నె నాగవేణి, గంగాధర్ పాల్గొన్నారు.

కవులను సన్మానిస్తున్న అతిథులు

మతసామరస్యానికి ప్రతీకలు పండుగలు

ప్రజాశక్తి - కడప అర్బన్

పండుగలు మతసామరస్యానికి ప్రతీకలని జెకె జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు లయన్ పఠాన్ ఖాదర్‌బాష అన్నారు. సోమవారం కనుమ పండుగను పురస్కరించుకొని హరిటవర్స్‌లో టీడీపీ రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ కులమతాలకు అతీతంగా విందు భోజనం ఏర్పాటు చేశారు. జెకె యూత్ సొసైటీ తరఫున హరిప్రసాద్‌కు ఎన్టీ రామారావు చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఖాదర్ బాష మాట్లాడుతూ కనుమ పండుగ రోజు విందును ఏర్పాటు చేయడం హర్షనీ యమన్నారు. కులమతాలతీతంగా ప్రతి సంవత్సరం విందుకు హాజరవుతున్న ముస్లిం సోదరులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో మతసామరస్యానికి చిహ్నంగా అందరూ కలిసి విందు భోజనాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జెకె యూత్ సభ్యులు సలీం, హరి పాల్గొన్నారు. **హరి ప్రసాద్‌ను సన్మానించిన సలావుద్దీన్..**నగరంలోని హరిటవర్స్‌లో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరి ప్రసాద్‌ను సోమవారం ప్రముఖ సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనుమ పండుగ రోజు కులమతాలకు అతీతంగా విందు భోజనం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. పండుగలు మతసామరస్యానికి ప్రతికగా నిలుస్తున్నాయని తెలిపారు. అందరూ ఆయు రారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ముస్లిం ఐక్య వేదిక నగర అధ్యక్షులు జమీర్, హ్యూమన్ రైట్స్ చైర్మన్ ఆరిఫుల్లా, నాయకులు ఖాజా, నగర ప్రముఖులు పాల్గొన్నారు.



హరిప్రసాద్‌ను సన్మానిస్తున్న సలావుద్దీన్

మాజీ అడ్వకేట్ జనరల్‌కు సన్మానం

మాజీ అడ్వకేట్ జనరల్ ను సన్మానిస్తున్న ప్రముఖులు

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న రాష్ట్ర హైకోర్టు న్యాయవాది ముజ్తాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ అడ్వకేట్ జనరల్ సి.వి మోహన్ రెడ్డిని సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ అడ్వకేట్ జనరల్ మాట్లాడుతూ యువత అనుకుంటే దేనినైనా సాధించవచ్చని పేర్కొన్నారు. యువ న్యాయవాది ముజ్తాహిద్ హుస్సేన్ చిన్న వయసులోనే హైకోర్టు న్యాయవాదిగా రావడం అభినందనీయమన్నారు. యువత సమాజంలో మంచి సేవలు అందించి ఉన్నత స్థానాలు పొంది భారతదేశానికి మంచి పేరు తీసుకో రావాలన్నారు. కార్యక్రమంలో నగర ప్రముఖులు హమీద్ హుస్సేన్, న్యాయవాది ఏ.ఎం.డి జావిద్, రామచంద్రారెడ్డి, తిరుపాల్ రెడ్డి, సాదిక్ హిలాల్, రాయల్ బాబు పాల్గొన్నారు.

నేటి నుంచి బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ

కడప : 2023–24 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన ఆదాయ అవసరాలు, విద్యుత్ రిటైల్ ధరలపై ఈనెల 19, 20, 21 తేదీలలో మూడు రోజులపాటు విశాఖపట్నం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ ఎస్. మునిశంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని విద్యుత్ వినియోగదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అభిప్రాయాలను, అభ్యంతరాలను తెలియజేయాలని కోరారు. తమ అభ్యంతరాలను ఏపీఈఆర్సీ.జీఓవీ. ఇన్ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలన్నారు. అలాగే కడప డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగ దారులు కడప నగరంలోని ఎర్రముక్కపల్లెలో ఉన్న విద్యుత్ శాఖ ఎస్ఇ కార్యాలయానికి వచ్చి వీడియో కాన్ఫరెన్స్లో తమ అభ్యంతరాలను తెలుపవచ్చన్నారు. రాజంపేట, రాయచోటి, పులి వెందుల, ప్రొద్దుటూరు, మైదుకూరు డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు కార్యాలయంలో నిర్వహించే వీడియో కాన్ఫరెన్సులో తమ అభిప్రా యాలను తెలియజేయవచ్చని పేర్కొన్నారు.

పార్వేట ఉత్సవంలో పుత్తా

చెన్నూరు : పెన్నా నదిలో పార్వేట ఉత్సవానికి కమలాపురం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తానరసింహారెడ్డి హాజరయ్యారు. సోమవారం చెన్నూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి వచ్చిన పుత్తా నరసింహారెడ్డి అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి పార్వేట ఉత్సవంలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కల్లూరు విజయభాస్కర్‌రెడ్డి, ఇంది రెడ్డి శివారెడ్డి, మల్లికార్జునరెడ్డి, కుంచెం రామకృష్ణారెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులకు షబ్బీర్, టిడిపి నాయకులు హనుమంతు రెడ్డి, ఆవుల పవన్ కుమార్ రెడ్డి, పాలగిరి సుదర్శన్ రెడ్డి, మన్నూరు అక్బర్, బీసీ మండల ఉపాధ్యక్షులు కృష్ణయ్య యాదవ్, బిసి అధ్యక్షులు ఆటో బాబు, ఆకుల చలపతి, కల్లూరు ఓబుల్ రెడ్డి, బాల గురయ్య, కొండపేట సుధాకర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మంజూరు అహ్మద్ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

21 నుంచి రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

పోరుమామిళ్ల టౌన్ : రాష్ట్ర స్థాయి చెకుముకి సంబరాలు జిల్లాలో ఈనెల 21, 22 తేదీలలో కడప జయరాజ్ గార్డెన్స్‌లో రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు జెవివి జిల్లా కార్యదర్శి గుడిమె ఇన్నయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సైన్సు సంబరాల్లో రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి 350 మంది విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రముఖ శాస్త్రవేత్తలు పాల్గొంటారని తెలిపారు. ఇస్రో నుంచి శాస్త్రవేత్తలు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు సలహాలు సూచనలు ఇవ్వనున్నారని, ఎన్ఐటి యూనివర్సిటీ ప్రొఫెసర్‌లు, జిల్లాలోని నలు మూలల ఉన్న ప్రముఖ డాక్టర్లు హాజరుకానున్నారని పేర్కొన్నారు.

యుటిఎఫ్ నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - పోరుమామిళ్ల

యుటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని జిల్లా కౌన్సిల్ సభ్యులు చెన్నయ్య పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ ఎన్నికల అధికారిగా, జిల్లా కార్యదర్శి కన్నా జోజయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యక్షులుగా కాజా నాయబ్ రసూల్, ప్రధాన కార్యదర్శిగా బి. ఈశ్వరరావు, గౌరవ అధ్యక్షులుగా పి. సుధీర్ కుమార్, ఉపాధ్యక్షులుగా పి శ్రీధర్ గౌడ్, ఆదిత్య లక్ష్మి ,కార్యవర్గ సభ్యులుగా ఎన్ సింహ రాయలు ,టి .సిద్దయ్య, విజయరావు, ప్రవీణ్ కుమార్, సిపిఎస్ అధ్యక్షులుగా ఎం సి గురయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పోలిరెడ్డి ,రాఘవేంద్ర, కృష్ణయ్య, చంద్రశేఖర్, ఆడిట్ సభ్యులుగా వెంకటరెడ్డి సంజీవ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వివేకానంద స్ఫూర్తితో సమాజసేవ

ప్రజాశక్తి - కడప

వివేకానంద స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమాజ సేవ చేయాలని బి సి నాయకులు గోవిందు నాగరాజు అన్నారు. జాతీయ యువజన దినోత్సవలలో భాగంగా సోమవారం నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో గాయత్రి మహిళా స్వయం సహాయక సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ దగ్గర ఉన్న నవ జీవన్ నివస్ నిరాశ్రయుల ల గృహంలో బిసి నాయకులు గోవింద్ నాగరాజు అందరికీ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు నారాయణమ్మ,, సభ్యులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ చేస్తున్న బీసీ నాయకులు గోవింద్ నాగరాజు

వైసిపి, బిజెపి కోటకు బీటలు

కడప అర్బన్ : రాష్ట్రంలో బిఎస్‌పితోనే వైసిపి, బిజెపి కోటకు బీటలు వారుతాయని బహుజన సమా జ్‌పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి సగిలి గుర్రప్ప పేర్కొన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఐరన్ లేడీ మాయావతి 67వ జన్మదిన వేడుకలను బహుజన సమాజ్ పార్టీ కడప జిల్లా కమలాపురం నియో జవర్గం లోని చెన్నూరు దళిత గ్రామంలో అసెంబ్లీ అధ్యక్షుడు రాజన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సగిలి గుర్రప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఎస్. జయరాం, ఉపాధ్యక్షులు బాలచంద్ర హాజర య్యారు.

ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి - వల్లూరు

సంక్రాంతి పురస్కరించుకొని నిర్వ హించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు సోమ వారం ఎస్ఐ విష్ణువర్ధన్ బహుమతులు అంద జేశారు. సంక్రాంతి సందర్భంగా వల్లూరు లో ముగ్గు లు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అందరికీ కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలందరూ సుఖ శాంతులతో ఆనందంగా గడపాలని అన్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐ మోహన్ రావు , ప్రవీణ్ కుమార్, బుసిపాటి కరుణాకర్, సతీష్, బాల చంద్ర, ప్రసాద్ పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ విష్ణువర్ధన్

శ్రీ కాలభైరవ స్వామి ఆలయానికి విరాళం

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని బాసట సేవా సంస్థ దత్తత గ్రామం ఎస్ఎస్. కొట్టాలు (కాలభైరవ పురం)లో నెలకొని ఉన్న కాలభైరవ స్వామి ఆలయ అభివృద్ధికి దాతలు రూ. 25 వేల విరాళం అందజేశారు. సోమవారం కాలష్టమిని పురస్క రించుకుని స్వామికి అభిషేకం, అష్టోత్తరం, కూష్మాండ దీప సేవా కార్యక్రమాలు అర్చకులు శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. ఆలయ చరిత్ర గురించి తెలుసుకున్న హైదరాబాద్‌కు చెందిన విర్కో ఫార్మసిటూకల్‌స అధినేత ముండ్ల శ్రీనివాసులరెడ్డి రూ.20 వేలు, కడప నగరానికి చెందిన శ్రీ వైభవ లక్ష్మి జ్యువెలర్స్ అధినేత చింతగింజల యశోధర్ రూ.5 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా బాసట అధ్యక్షులు మేరువ బాలాజీరావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జి.పురుషోత్తం, శ్రీను, రాజేష్,చంద్ర, పాల్గొన్నారు.

విరాళ అందజేస్తున్న దాతలు

షార్ట్‌హ్యాండ్, టైప్ రైటింగ్‌లతో ఉద్యోగ అవకాశాలు

ప్రజాశక్తి - కడప

షార్ట్ హ్యాండ్, టైప్ రైటింగ్ వల్ల ఉద్యోగ అవకాశాలు నిండుగా ఉన్నాయని శ్రీ గీత టైప్ అండ్ షార్ట్ హ్యాండ్ ఇన్స్టిట్యూట్ కడప అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, ప్రిన్సిపాల్ యు. సత్యనారాయణ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. హైకోర్టు నిర్వహించిన కోర్టు మాస్టర్ పరీక్షలు శ్రీ గీతా టైప్ అండ్ షార్ట్ హ్యాండ్ ఇన్‌స్టిట్యూట్ ఆరుగురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి అమరావతిలో ఉద్యోగాల్లో ఉన్నారన్నారు. షార్ట్ హ్యాండ్, టైప్ వల్ల ఉద్యోగాలు త్వరగా తెచ్చుకోవచ్చునని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్య, శిక్షణ సంస్థ టైప్, షార్ట్ హ్యాండ్ పరీక్షలను ఫిబ్రవరి 26న, షార్ట్ హ్యాండ్ పరీక్షలు మార్చి నెల 4,5 తేదీలలో నిర్వహిస్తుందని తెలిపారు. ఇందుకు సంబంధించి టైం టేబుల్ కూడా విడుదల చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనంలో ఉంచుకొని పరీక్షకు సిద్ధం కావాలని కోరారు.

నృత్యం చేస్తున్న విద్యార్థులు

శిల్పారామంలో సాంస్కృతిక వేడుకలు

కడప అర్బన్ : కనుమ పండుగను పురస్కరించుకొని శిల్పా రామంలో సోమవారం సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మిస్సా మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సినీ జానపద గీతాలు నృత్యాలు చేసి ప్రేక్షకులను అలరించారు. కార్య క్రమాలను శిల్పారామం ఏవో శివ ప్రసాద్ రెడ్డి పర్యవేక్షించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కలసపాడు : కలుసుపాడు మండలంలోని ఉన్నత పాఠశాలలో 2001–2002 సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్నిచ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు పాఠశాల అభి వృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని వారు తెలిపారు. కార్యక్రమంలో మణికంఠ, చంద్రశేఖర్, రామకృష్ణారెడ్డి, సుమన్, పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

వెలుగులోకి 9వ శతాబ్దం నాటి వీరగల్లు విగ్రహం

ప్రజాశక్తి - మైదుకూరు

మండలంలోని తిప్పిరెడ్డిపల్లె పడమర వైపు పుట్టకనుమ సమీపంలో తొమ్మిదో శతాబ్దం నాటి వీరగల్లు విగ్రహాన్ని చరిత్ర పరిశోధకుడు, రచయిత బొమ్మిశెట్టి రమేష్ గుర్తించి వెలుగులోకి తెచ్చారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విగ్రహం తూర్పుముఖంగా ఉందన్నారు. పూర్వం వేసిన మట్టి గూడలు ఇప్పటికీ ఆనాటి చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా ఉన్నాయన్నారు. తొమ్మిదవ శతాబ్దంలో ఆవుల మందపై పులి జరిపిన దాడిని ప్రతిఘటించిన వీరుడు ఆ యుద్ధంలో మరణించినందుకు గుర్తుగా ఈ వీరగల్లులును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వీరగల్లును గుర్తించడంలో, వెలుగులోకి తేవడంలో అటవీశాఖ అధికారి శ్రీహరి, తిప్పిరెడ్డిపల్లె ఆకుల నడిపి సుబ్బరాయుడు, కడప జిల్లా శాసనాలు, సంస్కృతి-చరిత్ర పుస్తకం సహకరించిందని తెలిపారు.

వీరగల్లు విగ్రహం

ఈ రోడ్డులో ప్రయాణమెలా..?

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మండలంలోని కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని అమృత్‌నగర్ రోడ్డు గుంతలమయంగా తయారైంది. ఈ రోడ్డులో వెళ్లాలంటే ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. అమృత్ నగర్‌కు వెళ్లాలంటే ఈ రోడ్డే ప్రధాన రహదారి. ఈ రోడ్డు నిర్మించి దాదాపు 15ఏళ్లు కావస్తోందని స్థానికులు తెలిపారు. గ్రామంలో ఆటో కార్మికులు, కూలీలు, పేదలు అధికంగా జీవిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయం సిబ్బంది ఈరోడ్డు నుంచే నిత్యం ప్రయాణం చేస్తుంటారు. అయినా ఎవరూ స్పందించడంలేదనే విమర్శలున్నాయి. అమృత్ నగర్ పొలిమేరల్లో జగన్న కాలనీ నిర్మిస్తున్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ముడి సరుకుతో నిత్యం టిప్పర్లు ఈ దారి నుంచి పోవడం వల్ల రోడ్డు మరింత దెబ్బతిందని స్థానికులు పేర్కొన్నారు. వృద్ధులు, గర్భిణులు, బాలింతలు ఆస్పత్రికి వెళ్లలంటే హడలిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రోడ్డును బాగుచేయాలని స్థానికులు కోరుతున్నారు.

అధ్వానంగా ఉన్న రోడ్డు

మోటర్ వైర్లు చోరీ

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్రజలకు తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, తాగునీటి మోటర్లకు అమర్చిన కేబుల్ వైర్లు ఆదివారం చోరీకి గురయ్యాయి. మండ లంలోని ఉప్పలూరు గ్రామం ఆకుతోటపల్లెకు వెళ్లే దారిలో చిన్న చెరువు వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్, తాగునీటి మోటర్లకు అమర్చిన కేబుల్ వైర్లు చోరీకి గురైనట్లు సోమవారం ఉప్పలూరు సర్పంచు గంగయ్య తెలిపారు. 50 మీటర్లు వైరు అపహరించారని, దీని విలువ దాదాపు రూ.7వేలు ఉంటుందన్నారు. నాలుగు నెలల కిందట పెద్ద చెరువులో ఏర్పాటు చేసిన మోటరు వద్ద 160 మీటర్లు వైర్లు చోరీ అయిందన్నారు. దీని విలువ దాదా పు రూ.20వేలు అన్నారు. అలాగే పక్కనే ఉన్న ఓ రైతు పొలంలో 2.20 మీటర్లు వైరు చోరీ జరిగినట్లు చెప్పారు. 4 నెలల వ్యవధిలో రెండు సార్లు మోటరు కేబుల్ చోరీకి గురికావడంతో పంచాయతీపై భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు సర్పంచు తెలిపారు.

మోటరు వద్ద తెగిపోయి ఉన్న కేబుల్

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ప్రసాద్ కోలా, పారిశ్రామిక వేత్త, బలిజ సంఘ అధ్యక్షులు గూడూరు గురు ప్రసాద్ సహకారంతో మాస్టర్లు శార్వన్, నంద, యస్.కె. డ్యాన్స్ స్టూడియో శిష్య బృందం జానపదం, వెస్ట్రన్ నృత్యాలు ప్రదర్శించారు. సంక్రాంతి పాటలకు కళా కారుల నృత్యాలు అల రించాయి. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు కిషోర్, సిద్ధయ్య, సలీం, బలిజ సంఘం కమిటీ సభ్యులు రాచనేని ఆంజనేయులు, మహేష్, విజయ్, జయ, పరిపాలనా అధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్యాలు

ఇష్టారాజ్యంగా మాంసం ధరలు

- పట్టని అధికారులు

ప్రజాశక్తి - వేంపల్లె

కనుమ పండగ సందర్భంగా సోమవారం మాంసం (మటన్) వ్యాపారులు ఇష్టారాజ్యంగా ధరలను పెంచేశారు. పెంచిన ధరలతో ప్రజలు అవాక్కయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లోనే కిలో మాంసం ధర రూ.800 చేశారు. కొన్ని ప్రాంతాల్లో అనారోగ్యంగా ఉన్న జీవాలను కోసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. నాణ్యత లేని మాంసం విక్రయాలతోపాటు అధిక ధరలతో వినియోగదారులు ఇదేమిటని ప్రశ్నిస్తే.. వ్యాపారులు బెదిరించారని పలువురు పేర్కొంటున్నారు. జీవాలను యథేచ్ఛగా రహదారిపైనే కోసి, అధిక ధరలకు విక్రయిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో బహిరంగంగా అధిక ధరలకు మాంసం విక్రయాలు జరుగుతున్నా తనిఖీలు చేయాల్సిన అధికారుల పర్యవేక్షణలేక పోవడంతో వ్యాపారుల ఇష్టారాజ్యంగా మారిందనే విమర్శలున్నాయి. పండగ పూట కూడా నాణ్యతగా ఉన్న మాంసం ఇవ్వకపోతే ఎలా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నిబంధనలు అతిక్రమించి అధిక ధరలతో పాటు నాణ్యతలేని మాంసాన్ని విక్రయిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని భయనేని దళితవాడ, వెంకట రెడ్డిగారిపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలకు కంప్యూటర్లు, ప్రింటర్లు సోమవారం పొద్దుకూరుపల్లిలో రెస్కో మాజీ చైర్మన్ సదిపిరాళ్ల కృష్ణారెడ్డి, సర్పంచ్ రవిశంకర్‌రెడ్డి స్వగృహంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సంబంధించిన కంప్యూటర్ ప్రింటర్లు, శంకర్ నారాయణ డిక్షనరీలు, విద్యా సామగ్రిని అందజేశామన్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు సైకిళ్లు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో మదర్ ఆస్పత్రి డాక్టర్ మదన్మోహన్ రెడ్డి, డాక్టర్ పద్మజా, మృదుల హాస్పిటల్ డాక్టర్ మృదుల, డాక్టర్ కమలాకర్‌రెడ్డి. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవీంద్ర రాజు, నరసింహులు, వైఎస్ఆర్‌టిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పొట్టిరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిన్నారికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రాయచోటి

పట్టణానికి చెందిన మహమ్మద్ షావలి 15 నెలల కుమార్తె బ్రెయిన్ ట్యూమార్‌తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడి కోట ద్వారకానాథ్ రెడ్డి సోమవారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. బెంగళూరు లోని సెయింట్ జోసెఫ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. మహమ్మద్ షావలి వంటమాస్టర్‌గా పనిచేస్తున్నాడు. తన కుమార్తెకు ఆరోగ్యం బాగోలేదని, సాయం చేయాలని ద్వారకనాథ్‌రెడ్డికి ఫోన్‌లో సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి ఆర్థిక సాయం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

మురుగునీటితో అవస్థలు

- రోగాల పాలవుతున్న ప్రజలు.. డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న ఖాళీ స్థలం

రోడ్లపై పారుతున్న నీరు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

నగర పంచాయతీ పరిధిలోని 11వ వార్డులోని ఏరువాక గంగమ్మ దేవాలయ పరిసర ప్రాంతంలోని ఇళ్ల మధ్యలో మురుగునీరు నిలుస్తోంది. ఈ క్రమంలో స్థానికులు రోగాలు ప్రబలుతాయని భయాందోళనకు గురవుతున్నారు. 11వ వార్డు వీధుల్లో మురుగు నీటి కాలువలు లేకపోవడంతో ఇళ్లలోని వృథా నీరు రోడ్ల వెంబడి ప్రవహిస్తోంది. నివాసాల మధ్య ఉన్న ఖాళీ స్థలంలో నీరు నిలుస్తోంది. ఆ నిల్వ కొద్ది రోజులకు మురుగునీరుగా మారి దోమలకు, క్రిమికీటకాలకు, పందులకు ఆవాసంగా మారింది. ఈ ప్రాంతంలో చాలామంది చిన్నచిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. వీరు పనుల నిమిత్తం బయటకు వెళ్లే సమయానికి మునిసిపాలిటీకి సంబంధించిన చెత్త సేకరణ కార్మికులు రాకపోవడంతో ఆ చెత్తను స్థానికులు పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో వేస్తున్నారు. అక్కడ చెత్త రోడ్ల వెంబడి పేరుకుపోయింది. మురుగునీరు, చెత్త వలన పరిసర ప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోందని, ఇళ్లలో ఉండలేక పోతున్నామని స్థానికులు వాపోతున్నారు. చెత్త డంపింగ్ యార్డ్‌ను తలపిస్తోంది. అక్కడ ఉన్న మురుగు నీరు, చెత్త వలన దోమల బెడద ఎక్కువైందని వాటి వలన విష జ్వరాలు ప్రబలుతున్నాయని ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఏడాది క్రితం ఇదే సమస్యతో నాయకులను, అధికారులను కలిసినప్పుడు నూతన సిసి రోడ్లు నిర్మాణం చేపట్టి, రోడ్డుపై పారుతున్న నీటిని వలసపల్లి రహదారిలోని ప్రధాన కాలువలోనికి పోయేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని స్థానికులు తెలిపారు. అయినా ఫలితంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన కాలువ వీధి దిగువన ఉన్నప్పుడు రోడ్లు ఎగువ నుండి దిగువకు వేయాలి.. కానీ దిగువ నుండి ఎగువకు ఎలా వేస్తారని అధి కారులను స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నాయకులు, అధికారులు ఈ సమస్యపై స్పందించి పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

దుర్వాసన భరించలేకున్నాం..

మురుగునీరు, చెత్త వలన దుర్వాసన వస్తోంది. వర్షాకాల సమయంలో వాసన భరించలేకపోతున్నాం. దానికి తోడు రోడ్ల వెంబడి నీరు ఎప్పుడూ పారుతూనే ఉంటుంది. ఈ సమస్యపై పరిష్కారం చూపే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

- మల్లేష్, స్థానికుడు

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఆరోగ్యం మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి సూచించారు. స్థానిక జిన్నారోడ్డులో ఆధునీకరించిన 'ఆర్నాల్డ్‌జిమ్ పాయింట్'ను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. అప్పుడే అవసరమైన సమయంలో మంచి నిర్ణయాలు తీసుకోగలడని ఆయన పేర్కొన్నారు. వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాభావంతో జిమ్ పాయింట్‌ను నిర్వహిస్తున్నారన్నారు. జిమ్ పాయింట్ యజమాని న్యూ ఆంధ్ర బాడీ బిల్డింగ్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ న్యామతుల్లా మాట్లాడుతూ యువత నిస్తేజంగా ఉండడం దేశానికి మంచిది కాదన్నారు. యవత ఉత్సాహంగా ఉంటూ మంచి నిర్ణయాలు తీసుకొని ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. ఇందుకు ఆరోగ్యంగా ఉండడం చాలా ముఖ్యమన్నారు. ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామశాలను ఆదునీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో శిక్షకులు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

జిమ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు

కమనీయం.. కల్యాణోత్సవం

ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని, తిరుపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ చైర్మన్

ప్రజాశక్తి - చాపాడు

మండలంలోని చియ్యపాడు గ్రామంలో జనమేజయ మహారాజుచే ప్రతిష్ఠించబడిన పురాతన దేవాలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి కల్యాణోత్సవాన్ని కనుల పండుగగా నిర్వహించారు. వేదమంత్రాల నడుమ కళ్యాణం నిర్వహించారు. ధర్మకర్త మండలి చైర్మన్ మహానందిగారి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే ఎస్.రఘురామి రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు తిరుపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు, చైర్మన్ ఎమ్మెల్యే రఘురామిరెడ్డిని, తిరుపాల్‌రెడ్డిని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాత్యాయని కన్స్ట్రక్షన్స్ ఎండి పెద్దిరెడ్డి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి టి. లక్షుమయ్య, జడ్‌పిటిసి భర్త శాంతరాజు, ఇకెఆర్ ట్రస్ట్ చైర్మన్ కార్తిక్ రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి రూ.3 లక్షల వితరణ

చాపాడు : మండలంలోని చియ్యపాడు చెన్నకేశవస్వామి ఆలయ అభివృద్ధికి పలువురు రూ.3 లక్షలు వితరణ చేశారు. ఆదివారం సాయంత్రం నిర్వహించిన శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి కల్యాణంలో విశ్వనాథపురం గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కార్తీక్‌రెడ్డి రూ.రెండు లక్షలు, ఖాజీపేట మండలం అచ్చనపల్లెకు చెందిన ప్రదీప్‌రెడ్డి రూపంలో మరో రూ.లక్ష ఆలయ చైర్మన్ మహానందిగారి నిరంజన్‌రెడ్డికి నగదు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సన్మానించారు. ఆర్థికసాయం చేసినందుకు ఆలయ చైర్మన్ అభినందనలు తెలిపారు.

దాతలను అభినందిస్తున్న ఆలయ చైర్మన్

ఉత్సాహంగా పార్వేట ఉత్సవం

ప్రజాశక్తి - మైదుకూరు

సంక్రాంతి పండుగలో భాగంగా సోమవారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మాధవరాయ స్వామి నంది వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూలతో పార్వేట ఉత్సవాన్ని దేవస్థానం చైర్మన్ భూమిరెడ్డి సుబ్బరాయుడు ప్రారంభించారు. బాణ సంచా పేలు స్తూ, మేళ తాళాలు, డప్పు వాయిద్యాలు, కేరళ నాట్య బృందాలతో కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా ప్రారంభమైంది. డిజె సౌండ్ సిస్టమ్‌తో యువకులు కేరింతలు కొడుతూ పాల్గొన్నారు. మైదుకూరులో ప్రారంభమైన ఈ ఉత్సవం సరస్వతీపేట, సర్వాయిపల్లె, పాతపాలెం, పార్వతీనగరం, మామిళ్లపల్లె, వెంకటాపురం, యాపరాపల్లి మీదుగా కొనసాగుతుంది. పెద్ద ఎత్తున మహిళలు, ప్రజలు బారులు తీరి స్వామివారిని దర్శించుకున్నారు.

గ్రామోత్సవంలో మాధవరాయస్వామి

ఊరేగింపులో శ్రీ మాధవరాయ స్వామి

చాపాడు : సంక్రాంతి పండగ ముగింపు సందర్భంగా సోమవారం గ్రామాల్లో పార్వేట ఉత్సవాన్ని ప్రజలు ఘనంగా నిర్వహించారు. అల్లాడుపల్లె వీరభద్రస్వామి, వెదురూరు పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి, చియ్యపాడు చెన్నకేశవస్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి, గ్రామోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం, భజనలు ఆకట్టుకున్నాయి. గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. చిత్రకారుడు చెన్నకేశవస్వామి మండల పరిధిలోని బసిరెడ్డిపల్లె, రేపల్లె, సిద్ధారెడ్డిపల్లెలో గ్రామోత్సవం నిర్వహించారు. విశ్వనాథపురం గ్రామంలో ఇకెఆర్ ట్రస్ట్ చైర్మన్ కార్తిక్‌రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు నిర్వహించి బహూమతులు అందజేశారు.

ప్రారంభానికి నోచని పశు వైద్యశాల

- ఆధునిక హంగులతో నిర్మాణం.. బిల్లులు రాలేదనే నెపంతో పశువులకు అందని వైద్యం

నిర్మాణం పూర్తయిన పశువైద్యశాల నూతన భవనం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలోని పశువైద్యశాలకు సంబంధించిన నూతన భవనం చిన్నచిన్న పనులు మినహా పూర్తయి ఏడాది దాటిన ప్రారంభానికి నోచుకోలేదు. వివరాల్లోకి వెళితే.. 2018లో అప్పటి టిడిపి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఆదినారాయణరెడ్డి ప్రభుత్వ పశువైద్యశాలకు నూతన భవనాన్ని కేటాయించారు. దాదాపు రూ.60 లక్షలతో ఈ నూతన భవన నిర్మాణాన్ని చేపట్టారు. ఈ నూతన భవనంలో ఆధునిక ల్యాబ్, రైతు సదస్సులు నిర్వహించుటకు సభాస్థలి, వైద్యులకు ప్రత్యేక గది, రోగనిరోధక మందులు సరఫరా చేయు గది వంటి ఆధునిక హంగులతో 2021లోనే పూర్తయింది. అయితే సదరు భవన నిర్మాణ కాంట్రాక్టర్‌కు బిల్లులు అందకపోవడంతో భవనాన్ని పశువైద్య అధికారులకు అప్పగించలేదని సమాచారం. బిల్లులు చేయాలంటే మిగిలిన చిన్న చిన్న పనులను కూడా పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్‌ను పశువైద్య అధికారులు కోరినట్లు సమాచారం. కానీ బిల్లులు ఇస్తే గాని మిగిలిన పనులు చేయలేమని కాంట్రాక్టర్ ససేమిరా అన్నట్లు తెలిసింది. ప్రస్తుత నాయకులు ఈ నూతన భవనం ప్రారంభోత్సవానికి సంబంధించిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారనే విమర్శలున్నాయి. ఈ పశు వైద్యశాల ప్రారంభిస్తే, దాన్ని కేటాయించిన వారికి మంచిపేరు వస్తుందనే ఆలోచనలో ప్రస్తుత నాయకులు ఉన్నట్లు ఆరోపణలున్నాయి. ఇక్కడ పశువైద్య సిబ్బంది కొరత ఉంది. సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఏదేమైనా రైతులకు మేలు కలిగేలా పశువైద్యశాలపై రాజకీయాలు మాని భవనాన్ని ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు.

రైతు సదస్సులు నిర్వహించలేకున్నాం

ప్రస్తుత పశువైద్యశాల భవనం పాతది కావడంతో రైతు సదస్సులు నిర్వహించుటకు సరైన గదుల్లేవు. రైతు సదస్సులు నిర్వహించలేకున్నాం. నూతన భవనంలో రైతు సదస్సుల కోసమే ప్రత్యేక గదులు నిర్మించారు. అధికారులు చొరవ చూపి త్వరగా నూతన భవనాన్ని పశువైద్యశాలకు అప్పగించాలని కోరుకుంటున్నాం.

-రమణయ్య, పశువైద్యులు, ఎర్రగుంట్ల

సేవకు స్పందించే గుణం కావాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

సేవకు డబ్బు అవసరం లేదని, స్పందించే గుణం కావాలని మే ఐ హెల్ప్‌యు ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్‌రావు పేర్కొన్నారు. ఈ ఫౌండేషన్ వారికి దాత స్థానిక శ్రీ సుమాంజలి గార్మెంట్స్ యాజమాన్యం గాజుల కృష్ణయ్య సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ అమ్మ శరణాలయం వృద్ధులకు దుస్తులు నిత్యావసర వస్తువులు మోరే లక్ష్మణ్‌రావుకు అందజేశారు. ఈ సందర్భంగా మోరే లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ గాజుల కృష్ణయ్య కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మారెన్నో ఇలాంటి సేవలు చేయలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సిఇఒ మల్లికార్జున్, తిరుపాల్, రాజశేఖర్, వెంకటరమణయ్య పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేస్తున్న కృష్ణయ్య

పండుగలు మానవ జీవితంలో అంతర్భాగం

- పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

పండుగలు మానవ జీవితంలో అంతర్భాగమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కనుమ పండుగ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి గాలి పటాలు విడిచి పెట్టారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ మనుషుల మధ్య అనుబంధాలు, ఆప్యాయతలు పెంచడంలో పండు గలు ప్రముఖపాత్ర వహిస్తాయన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబాలు అన్నారు. సంక్రాంతి తెలుగు వారికి పెద్ద పండుగతోపాటు రైతుల, పల్లెల పండుగ అన్నారు. సంక్రాంతి పండుగ నుండి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమ వుతుందన్నారు. కార్యక్రమంలో తులసిరెడ్డి కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, రామకృష్ణ, శివ, వెంకటేష్, అమర్, సుబ్రహ్మణ్యం, బద్రీ, సుబ్బరాయుడు, చెన్నకేశవ పాల్గొన్నారు.

గాలి పటాలు ఎగరవేస్తున్న పెట్టుతున్న తులసిరెడ్డి

ముద్దనూరు : మండలంలోని ప్రజలు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండుగలో భాగంగా భోగి, మకర సంక్రాంతి, కనుమను సంప్రదాయ పద్ధతిలో సంబరాలు జరుపుకున్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సిఐ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సంప్రదాయ దుస్తులతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఎఎస్ఐలు శ్రీనివాసులు, ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుల్ వాణి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి - చాపాడు

సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వెదురూరు, నరహరిపురం గ్రామాల్లో సోమవారం నిర్వహించిన బండలాగుడు పోటీలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి ముఖ్యఅతిథిగా పోటీలను ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి ఎడ్లు వచ్చాయి. మొదటి బహుమతిగా రూ.1,00,116, రెండవ బహుమతిగా రూ.70,116, 3వ బహుమతిగా రూ.40,116, నాలుగో బహుమతిగా రూ.20116, 5వ బహుమతిగా రూ.10116గా నిర్ణయించారు. నరహరిపురంలో మొదటి బహుమతిగా రూ.1,10,116గా నిర్ణయించారు. ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి, హార్టికల్చర్ సలహాదారులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి పార్వతీ సమేత సంగమేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపిపి టి.లక్ష్మయ్య, వైసిపి నాయకులు ఎల్లారెడ్డి, జయరామిరెడ్డి, సుబ్బారెడ్డి, జయ సుబ్బారెడ్డి, శివ, వీరారెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

వేంపల్లె : చింతలమడుగుపల్లె గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఎడ్లచే బండలాగు పోటీలు హోరాహోరీగా సాగాయి. కనుమ పండుగ సందర్భంగా సోమవారం ఈ పోటీలను గ్రామ వైసిపి నేత చలవారెడ్డి ప్రారంభించారు. మండలంలోని పలు గ్రామాల రైతులు తమ ఎడ్లచే బండలాగు పోటీల్లో పాల్గొన్నారు. 15 నిమిషాలు పాటు పెట్టిన సమయంలో బండను ఎక్కువసార్లు లాగిన ఎడ్లకు మొదటి బహుమతిగా ఎన్నుకున్నారు. ఈ పోటీలను తిలకించేందుకు ప్రజలు భారీ సంఖ్యలో విచ్చేశారు. మొదటి బహుమతిగా రూ.5వేలను చింతల మడుగుపల్లెకు చెందిన సింగారెడ్డి భరత్‌కుమార్‌రెడ్డి, రెండవ బహుమతిగా రూ.4వేలు, మూడవ బహుమతిగా రూ.3వేలను గ్రామస్తులు అందజేశారు. పోటీల్లో ఏడు జతల ఎడ్లు పాల్గొన్నాయి. దరియా సుధాకర్, చెప్పలి రాజు, సుబ్బారెడ్డి ఎడ్లు మొదటి, రెండవ, మూడవ బహుమతులను గెలుచుకున్నాయి.

బహుమతి అందజేస్తున్న వార్డు మెంబర్ బాలరాజు

ఉల్లాసంగా ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - వేంపల్లె

సంక్రాంతి పం డుగ సందర్భంగా మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీలు ఉత్సా హంగా, ఉల్లాసంగా నిర్వహించారు. స్థానిక సంఘం వీధిలోని గౌరీదేవి ఆలయం వద్ద బలిజ సంఘం ఆధ్వ ర్యంలో మహిళలకు ముగ్గులు, ఆటల పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన మహిళలకు పిసిసి మీడియా చైర్మన తులసిరెడ్డి సతీమణి అలివేలమ్మ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కుళాయప్ప, కటిక చంద్రశేఖర్ మాట్లాడుతూ ముగ్గుల పోటీలను బలిజ సంఘం ఆధ్వర్యంలో చేపట్టామన్నారు. పోటీలు వల్ల ప్రజల మధ్య ఐక్యత ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు కొత్తూరు రెడ్డయ్య, డాక్టర్ రంగయ్య, నామా శేఖర్, వార్డు మెంబర్ ముత్యాల ఆంజనేయులు, బలిజ సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

బహుమతులు ప్రదానం చేస్తున్న అలివేలమ్మ

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి రాయచోటి

సంక్రాంతికి పండుగను పురస్కరించుకుని రాయచోటి మునిసిపాల్టీ పరిధిలోని 30వ వార్డులోని ఎగువ అబ్బవరం హరిజనవాడలో అంబేద్కర్ యువసేన అధ్యక్షులు అబ్బవరం శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్న మెంటులో విజేతలకు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రామాంజనేయులు సోమవారం బహుమతుల ప్రదానం చేశారు టోర్నమెంట్‌లో నాలుగు టీములు పాల్గొని ఉత్సాహంగా ఆడాయి. ఇందులో ధోని -11 గ్రూపు గెలుపొందారు. గెలుపొందిన వారికి మెమెంటుతో పాటు నగదు , ఆల్ రౌండర్‌గా ప్రతిభ కనబరిచిన అబ్బవరం తేజ, బెస్ట్ బౌలర్‌గా అబ్బవరం ఆది, బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా ఉప్పులూరు కిరణ్ కుమార్ తమ ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుచుకున్నారు కార్యక్రమంలో బిఎస్‌పి అధ్యక్షులు ఏ యుగంధర్, దళిత నాయకులు వి.వెంకటరమణ, ఎ.నారాయణ, ఎ. శ్రీనివాసులు, రెడ్డయ్య, ఉప్పులూరు వెంకటరమణ హరి పాల్గొన్నారు.